క్లుప్తంగా

డిగ్రీ కళాశాల నిరవధిక బంద్

మరికల్: రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్ర డిగ్రీ కళాశాలల యాజమాన్యం పిలుపు మేరకు మంగళవారం నుంచి బంద్ పాటించారు. మండలంలోని డిగ్రీ కళాశాలలు బంద్‌చేసి నిరసన వ్యక్తం చేశారు. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించేవరకు డిగ్రీ కళాశాలు నిరవధిక బంద్ పాటిస్తామని కళాశాల యాజమాన్యం తెలిపారు.

హిందువులపై దాడులు అరికట్టాలి



మాగనూర్: హిందువులపై దాడులు ఆరికట్టాలని హిందువాహిని అధ్యక్షుడు అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు.. సికిందరాబాద్ కుమ్మరివాడలో ముత్యాలమ్మ తల్లి విగ్రహంపై జరిగినటువంటి దాడి ఘోరమైన దుశ్చర్య అన్నారు. విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. హిందువులపై దేశ వ్యాప్తంగా అనేక దాడులు జరుగుతున్న పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భీంరాజ్, వెంకటేష్, ఆనంద్, అనిల్, శంకర్‌రెడ్డి, గౌరీశంకర్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



కృష్ణా: ప్రతి పౌరుడు కూడా బీజేపీలో చేరాలని, ఆ అవసరం ఉందని మండల కార్యదర్శి నర్సప్ప అన్నారు. మంగళవారం మండలంలోని కున్సిలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల మేరకు గ్రామాల్లో పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు తెలిపారు. పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నారని, ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శవంతమైనవని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నాయకులు శరణప్ప, మల్లికార్జున్, మహాదేవప్ప, సాయిబన్న తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటాకు నివాళి



మరికల్: దేశానికి రతన్ టాటా చేసిన సేవలను గౌరవిస్తు మండలంలోని పీఎస్ ఏంజెల్స్ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ మేరకు.. కరస్పాండెంట్ మల్లేష్ మాట్లాడారు.. పేదలకు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో తిరుపతయ్య, రఘు, జీవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫౌండేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తిమ్మయ్య

కృష్ణా: మండలంలోని ముడుమాల్ గ్రామానికి చెందిన తిమ్మయ్యను సహాయ ఫౌండేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎంపిక చేయడంతో శుభ పరిణామమని గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టంకరి శివప్రసాద్ యాదవ్ నియామకపత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ నాయకులు సోఫి, చెన్నయ్యగౌడ్, వీఆర్ఎల్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీఓకు సన్మానం



మక్తల్: మండల ఎంపీఓగా పనిచేస్తున్న రహిమోద్దిన్ పదోన్నతిపై మాగనూర్ ఎంపీడీఓగా బదిలీపై వెళ్లడంతో మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బంది ఆయనను సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ రాజు, జూనియర్ అసిస్టెంట్ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ విద్య.. అంతా మిథ్య

- ప్రభుత్వ పాఠశాలలో కుంటుపడ్డ కంప్యూటర్ బోధన
- నిర్వహణ లేక మూతపడ్డ కంప్యూటర్లు
- గత కొన్నేళ్లుగా అందని ద్రాక్షలా సాంకేతిక విద్య



నర్వ కేజీబీవీలో కంప్యూటర్ విద్యను అందిస్తున్న శిక్షకులు (ఫైల్)



పెద్దకడ్మూర్ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు (ఫైల్)

మక్తల్ (నర్వ): విద్యార్థులకు నేడు సాంకేతిక విద్య ఎంతో అవసరం. ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య నేర్పించకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ కేంద్రాలకు వెళ్లి శిక్షణ తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమై పోతున్నారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోధనతో నూతన హంగులు సమకూరుస్తోంది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో దృష్య రూప తరగతులొచ్చాయి. అయినప్పటికీ కంప్యూటర్ విద్యమాత్రం ఆటకెక్కింది. రూ. లక్షలు విలువ చేసే కంప్యూటర్లు ఉన్నా బోధకులు లేక అవి మూలకుచేరాయి.

గతంలో ప్రారంభం ఇలా..

నవంబర్, 2008లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు రెండు విడుతలుగా కంప్యూటర్లను అందజేసింది. ఒక్కో పాఠశాలకు 11చొప్పున కంప్యూటర్లు, పలు పాఠశాలల్లో జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేశారు. వీటి నిర్వాహణ బాధ్యతను ఓ ఏజెన్సీకి ఐదేళ్ల వరకు అప్పగించింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ఈ కంప్యూటర్ విద్యాబోధనను ప్రారంభించింది. బోధకులకు నెలకు రూ.2476 వేతనం చెల్లించేవారు. అప్పట్లో వేతనాలు సక్రమంగా అందజేయకపోవడంతో పలువురు బోధకులు మధ్యలోనే మానేయడంతో పలు పాఠశాలలో కొంతకాలం ఒక్కరితోనే కంప్యూటర్ బోధన కొనసాగింది. మూడేళ్లపాటు పాఠశాలల్లో సాంకేతిక విద్య విధుల్లో చేరలేదు. దీంతో సెప్టెంబర్ 2013లో ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ బోధన పూర్తిగా నిలిచింది. అప్పటినుంచి విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందని ద్రాక్షగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక సాంకేతిక శిక్షణకు ఈ కంప్యూటర్లను వినియోగించి రెండునెలలు శిక్షణను ఏర్పాటు చేయాలని మండల విద్యార్థులు కోరుతున్నారు.

ఎలా చేయాలి..

- పని చేయని మానిటర్లు, సీపీయులకు మరమ్మతు చేయించాలి.
- స్వచ్ఛంద సంస్థలను, బడా కంపెనీలను భాగస్వామ్యులను చేసి సీఎస్ఆర్ కింద నిధులు సమకూర్చాలి.
- ఆయా పాఠశాలల్లో కనీసం ఒక్క కంప్యూటర్ శిక్షకుడిని ఏర్పాటు చేయాలి.
- జిల్లాలో పాలనాధికారులు ప్రత్యేక నిధులు ద్వారా సమకూర్చవచ్చు.
- ఎంపీ, ఏసీడీసీ నిధులతో శిక్షకులను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలి.
- పాత కంప్యూటర్‌ల్లో కొత్త సాఫ్ట్‌వేర్‌లతో అప్‌డేట్ చేయాలి.

తగిన చర్యలు తీసుకుంటాం..



మనఊరు–మనబడి కార్యక్రమంలో నిరుపయోగంగా మారిన కంప్యూటర్ బోధన అంశం ప్రస్తావనకు వచ్చింది. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లను మరమ్మతు చేపట్టి వినియోగంలోకి తేవాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మన ఊరు- మనబడి కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాలలకు ట్యాబ్‌లు, హైస్కూల్‌లకు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కోసం నివేదిక పంపించాం.

– విద్యసాగర్, ఏఎంఓ, నారాయణపేట

అబ్దుల్ కలాం చిరస్మరణీయుడు



నారాయణపేటలో కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ జెడ్పీస్కూల్‌లో మంగళవారం ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డీఎస్ఓ భానుప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.. ఆయన జీవిత విశేషాలను తెలియజేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎం భారతి, టీచర్లు మధుసూదన్, నర్సింహ, నిర్మల, శశికళ, శిరీష, శ్రీదేవి పాల్గొన్నారు.

మద్దూరు: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని మండలంలోని అతిథి గృహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, నారాయణ, హన్మంతు, చిన్నయ్య, దాసు, ఆంజనేయులు, వెంకటన్న, రాములు, పోన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్ పాఠశాలలో మంగళవారం దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలాం దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం మహేష్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బన్నేష్, సత్యపాల్, కిశోర్‌కుమార్, కిరణ్‌కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ (నర్వ): ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని ఉన్నత పాఠశాలలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం మధుసూదన్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సంతోష, రఫీ, ఎంపీఓ రాఘవేంద్ర, పంచాయతీ సెక్రటరీ బుచ్చారెడ్డి, ఉపాధ్యాయులు మన్యం, రఘు, ప్రకాష్, మల్లేష్, రాజు, మురళి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..



నర్వలో..

గాలికుంటు వ్యాధి టీకాలు ప్రారంభం



మాగనూర్‌లో పశువులకు టీకాను వేస్తున్న వైద్యసిబ్బంది

మాగనూర్: పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పశువుల కాపరులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని వెటర్నరీ డాక్టర్ శశికుమార్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మందిపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు గొర్రెలకు, మేకలకు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది, పశువుల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు నేటి నుంచి నవంబర్ 14 వరకు మండలంలో పవువైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా వేయనున్నట్లు వెటర్నరీ డాక్టర్ సబిత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాడి రైతులు ముందు జాగ్రత్తగా తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలని ఆమె కోరారు.

కోస్గి: ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ విశాల సూచించారు. ఈ నెల నేటి నుంచి వచ్చేనెల 14 వరకు గ్రామాల్లో గాలికుంటు వ్యాధినివారణ టీకాల పంపిణీ పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

దామరగిద్ద: మండలంలోని పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధిటీకాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు మండల పశువైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. వచ్చేనెల 14వరకు గ్రామాల వారిగా పశువైద్య క్యాంప్‌లు నిర్వహించి టీకాలను అందజేస్తున్నామని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏఎస్ఐ ఆంజనేయులు



వాహనదారులతో మాట్లాడుతున్న కానిస్టేబుల్

నారాయణపేట రూరల్: సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక పీఎస్‌లో మంగళవారం ఏఎస్ఐ ఆంజనేయులు ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికావొద్దని, తక్కువడ్డీకి లోన్ ఇస్తామని, తక్కువ రేట్‌కి వాహనాలు దొరుకుతాయని, మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930టోల్ ఫ్రీనంబర్‌కు కాల్‌చేసి తెలపాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పీసీ సంతోష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

- ప్రతి హనానికి నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్, గోవింద్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని వీరసవర్కార్ చౌరస్తాల్లో వాహనాలు తనిఖీలు చేపట్టారు. వారు మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారమే నంబర్‌ప్లేట్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

విద్యార్థికి అభినందన

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండకు చెందిన విద్యార్థి శివ బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించాడు. స్థానిక జెడ్పీస్కూల్‌లో టెన్త్ చదువుకుని, 2024వార్షిక పరీక్షల్లో 9.8జీపీఏ సాధించాడు. ఈ మేరకు విద్యార్థిని మంగళవారం పాఠశాల ఆవరణలో శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం సునీత, పీఈటీ రమణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన



చేతులు కడిగే విధానంపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు

కోస్గి: ప్రతి మనిషి ఆరోగ్య పరిరక్షణ విషయంలో చేతుల శుభ్రత సైతం కీలకంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు సరియైన పద్ధతిలో చేతులను శుభ్రం చేసుకోవాలని సైన్స్ ఉపాధ్యాయుడు వార్ల మల్లేశం సూచించారు. ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మీర్జాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా చేతులు శుభ్రం చేసుకునే విధానాన్ని, చేతుల శుభ్రత ఆవశ్యకతను సమగ్రంగా వివరించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

19న విద్యాపరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం

నారాయణపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు విద్యావంతులు, ప్రజాసంకల్పవాదులు, మేధావుల అభిప్రాయాన్ని సేకరించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు తెలంగాణ విద్య పరిరక్షణ రాష్ట్ర కమిటీ పిలుపు ఈ నెల 19న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా నేతలు దేవేందర్, రెడ్డప్ప, హైమావతి, సూర్యచంద్రులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు.. విద్యారంగానికి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ మేరకు.. అధిక నిధులను కేటాయించకుండా గత ప్రభుత్వ మాదిరే 7.3శాతం నిధులను కేటాయించిందన్నారు. ఈ సమావేశంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవేందర్, రెడ్డప్ప, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుట్కా పాకెట్ల పట్టివేత



నారాయణపేట రూరల్ : మండలంలోని జాజాపూర్‌లో మనోహర్ అనే వ్యక్తికి చెందిన కిరాణా షాపులో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి రూ.5370 విలువ గల గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి మనోహర్‌పై కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాముడు తెలిపారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలి

మక్తల్: ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు కోరారు. పట్టణంలో మంగళవారం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు.. రైతులు అరుగాలం కష్టపడి పండించిన పత్తిని ప్రైవేట్‌లో అమ్ముకుంటే రూ. 2వేల నుంచి 3వేల వరకు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. రైతులనుంచి ప్రైవేట్ ఏజెంట్ దారులు 4000నుంచి 6000 వరకు అమ్ముకుంటున్నారని అన్నారు. అలాగే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న నాయకులు

ఊట్కూరు: మండలంలోని మంగళవారం వీఐడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై మహిళా సంఘం సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు.. కౌన్సిలర్ చాంద్ సుల్తానా బ్యాంక్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్‌లో ఖాతాలు తెరవాలని, ఖాతాలతోపాటు ఇన్సూరెన్స్ పథకాలను భాగస్వామ్యం కావాలని ఆమె తెలిపారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హాజమ్మ, నారాయణ, శివశంకర్ పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విండో చైర్మన్



మద్దూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

మరికల్: మండలంలోని తీలేర్ సొసైటీ వద్ద మంగళవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ రాజేందర్‌గౌడ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సన్న రకాలకు ప్రకటించిన రూ. 500బోనస్‌ను ప్రభుత్వం సూచించిన 33రకాల సన్న రకం ధాన్యాలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యానికి రూ. 2300 ధర ప్రకటించినట్లు తెలిపారు. రైతులు సాగుచేసిన ప్రతిగింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఇలా కొర్రీలు పెట్టడం పద్ధతి కాదని రైతులు పాలకవర్గం చైర్మన్, అధికారులతో వాదనకు దిగారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్యనారాయణ, కార్యదర్శి కృష్ణ, సూర్యమోహన్‌రెడ్డి, వీరన్న, కృష్ణయ్య, తిమ్మారెడ్డి, రఘుపత్తిరెడ్డి, అంజనేయులు, రాములు, హరిష్, రామకృష్ణ, గోవర్ధన్, రవి, జయసింహారెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: వానకాలం సీజన్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మద్దూరులో, ఐకేపీ ఆధ్వర్యంలో పెద్దపూర్‌లో మంగళవారం మండల ప్రత్యేకాధికారి సుదర్శన్ ప్రారంభించారు. ఈ సీజన్ రైతులు ఏ గ్రేడ్ రకం వరికి క్వింటాల్‌కు రూ. 2,320, బీ గ్రేడ్ రకం రూ. 2,300 అందజేస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం నారాయణ తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ, ఎంపీడీఓ నర్సింహారెడ్డి, తహసీల్దార్ మహేష్‌గౌడ్, మానిటరింగ్ అధికారిణి అనురాధ, సీఈఓ భాస్కర్‌గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఏడీకి ఫిర్యాదు



ఏడీకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కోస్గి: పట్టణంలోని 9వ వార్డు బ్రహ్మణ వీధిలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారడంతోపాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ విషయంలో కలెక్టర్ స్వయంగా కాలనీలో పర్యటించిన సమస్య పరిష్కరించడం లేదని మంగళవారం బీఆర్ఎస్ నాయకులు విద్యుత్‌శాఖ ఏడీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏడీ కార్యాలయంలో సంబంధిత సమస్యను వివరించి, కలెక్టర్ చెప్పిన ట్రాన్స్‌కో అధికారులు సమస్యను పరిష్కరించకపోవడంతో ఇళ్ల మధ్య విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో కౌన్సిలర్ జనార్ధన్‌రెడ్డి, బందెప్ప, నాయకులు వెంకట్‌నర్సింహులు, సాయప్ప, అంజిలయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా గంధోత్సవం

మద్దూరు: మద్దూరు, దమ్‌గాన్‌పూర్‌లో మహిబూబ్ సుహాని గంధోత్సవాలు ఆయా దర్గ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ మేరకు.. ముస్లింలు గంధోత్సవాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మసీద్ వద్ద ప్రత్యేక ప్రార్థలను చేశారు. మంగళవారం మద్దూరు, దమ్‌గాన్‌పూర్, నాగిరెడ్డిపల్లి, పర్సపూర్, ఖాజీపూర్ తదితర గ్రామాలకు చెందిన భక్తులు గ్యార్మీ చేశారు. బుధవారం జాతర ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



దమ్‌గాన్‌పూర్‌లో మొక్కలు తీర్చుకుంటున్న భక్తులు



మద్దూరులో చాదర్ సర్పించి ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు